# దెయ్యాల కొంప



* రచన : అత్తిపిల్లి సూర్యకుమారి *

భద్రాచలంగారు కొన్నాళ్ళుగా ఇంటికోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లు అద్దెకుంటున్న ఇల్లు చాలా చిన్నది. వర్షాలుకి వాటికి నిలబడదు. కుటుంబం చాలా పెద్దది, అందుకనే ఎలాగైనా ఒక పెద్ద పోర్షను 60 రు. లు కేనా దొరికితేచాలు ననుకుంటున్నారు. స్నేహితులందరితోను ఈ విషయం చెప్పారు.

ఒక రోజు భద్రాచలం గారు ఆఫీసునుంచి ఇంటికి వస్తుంటే, అతని స్నేహితుడు రామచంద్రంగారు కలిసేరు. అ మాట ఈ మాట చెప్పుకుంటూ అద్దె ఇల్ల విషయాలలోకి దిగేరు

'చూడు రామచంద్రం! మీవైపు మాకో ఇల్లుచూసి పెట్టవోయి! 60 రు. లు వరకు ఇస్తా! పోర్షను మటుకు పెద్దదుండాలి.'

దానికి రామచంద్రం 'ఈ రోజులలో అద్దె ఇల్లు పెద్ద పోర్షను 60 రు. కి ఎక్కడ దొరుకుతున్నాయి? అయినా చూద్దాం నానొక ఇంటిగురించి తెలుసుగాని అందులో మీరు దిగవద్దు!' అన్నారు.

'అదేంటి రామం నువ్వే దిగొద్దు అంటున్నావు? ఏంటో అ ఇంటి గురించి విపులంగా చెప్పు వీలయితే అందుకనే దిగుదాం' అన్నారాయన.

'ఏమీ లేదోయ్! మావీది తెలుసుకదా! కొంచెం ఊరికి దూరంగా ఉంది. మా వీదికన్నా ఇంకాదూరంలో మన ఊరికి కొంచెం దూరమే అనుకో పెద్ద ఇల్లు ఉంది. చుట్టూ పెద్దతోట మద్య ఇల్లు'

'అయితే అది మనకెక్కడ అందుబాటులో ఉంటుంది రామం!' అందుకున్నారు భద్రాచలం గారు.

'అబ్బే అందుబాటుకేం? బాగానే ఉంది.

నువ్వు 60 రు. లు పెద్దపోర్షను కిస్తానన్నావు కదా! అ ఇల్లు 50 రూ. లుకి అద్దెకిస్తారుట. ఇంటి స్వంతదారు కూడా నాకు తెలుసు.

'అ! ఏమిటి? 50॥ రు లకి అంత పెద్ద ఇల్లా?' బోలేడు ఆశ్చర్యపోయేరు. భద్రాచలంగారు.

ఉత్తినే 50 రూ॥ లకి ఇస్తునారేంటి! అ ఇంటికో వదంతి ఉందిలే! అందుకే.'

'ఏమిటా వదంతి?'

'దయ్యాల కొంపని'

'ఓ అన్నారాయన! దయ్యాలకొంపే? అయితే వద్దు బాబోయ్' అసలే చిన్నా చితకాపిల్లలు, ఆ తరువాత ఏదయినా అయెతే చస్తాం!'

'ఆ! అదేనోయ్ నేను చెప్పదలుచుకుంటున్నది. లేకపోతే ఆ ఇల్లు 300 రు॥ లు ఇచ్చినా ఎవరూ అద్దెకియ్యరు. నువ్వు పిల్లల వాడివి ఆ ఇంట్లో దిగొద్దు!'

సంభాషణ అంతటితో ముగిసింది.

* * * *

'ఏమటదీ ఇంట సంగతేమిటయింది?' అడిగింది పార్వతమ్మ పార్వతమ్మ భద్రాచలం భార్య: వారికి 8 గురు సంతానం. పెద్దవాడు రామం బి. ఎస్. సి. చదువుతున్నాడు. తరువాత ఇద్దరు అడపిల్లలు. కమల, విమల. ఒకరు పి. యు. సి. ఇంకొకరు మెట్రిక్యులేషన్ చదువుతున్నారు. తరువాత వరుసగా 5 గురు మొగపిల్లలు తల్లి వీరందరూ ఉండడానికే పెద్ద పోర్షనుకోసం ప్రయత్నిస్తున్నాడు.

'ఏమండీ ఏమీ మాట్లాడరు, ఇవాళ మళ్ళా ఇంటితను ఒచ్చి మీకోసం చూసి చూసి త్వరలో ఇల్లు కాలీచేయమని ఇల్లు మరామ్మతుచేస్తానుని' అన్నాడు.

'ఎక్కడా ఇల్లు దొరకటంలేదే! నా ఫ్రెండు రామచంద్రం ఒక ఇంటిగురించీ చెప్పేదు. దానికి 50 రూ॥ లు

అద్దెటగాని అది దయ్యాలకొంపని వదంతి ఉందట !'

అదివిని పార్వతమ్మగారు చాలా భయపడ్డారు. కాని పిల్లలందరూ, 'ఈకాలం దయ్యాల భయమేమిటమ్మా? ఎవరన్నా నవ్వుతారు!' అని హేళన చేయసాగేరు.

ఇంతలో రామం ప్రవేశించేడు 'ఏమిటినాన్న సందడి?'

'ఏమీ లేదురా! ఇంటతను వచ్చి వారంరోజులలో ఇల్లు కాళీచేసేమన్నాడు–మా ప్రెండు ఒక ఇంటిగురించి చెప్పేడుగాని అది దయ్యాలకొంపట 50 రూ॥ లు అద్దె'

'దెయ్యాలేంటి?' నాన్ సెన్స్! అంతా ఒట్టిభ్రమ! ఒప్పుకొండి నాన్నగారు దిగిపోదాం! ఏదయ్యాలు లేవు ఈకాలం దెయ్యాలేమిటి?'

'అదేనురా సరేలే ఎలాగైనా ఇల్లు కాలీచేయాలి ఆ కొంపకే పోదాం రేపు ఇంటిఅతనితో మాట్లాడుతాను,'

మర్నాడు దయ్యాలకొంప ఇంటి యజమానిని కలుసుకున్నాడు భద్రాచలం–

'చూడండి అందరూ దెయ్యాలకొంపని వదలి వెళ్ళిపోతున్నారు. మీరు పిల్లల గలవాళ్లు కూడా ఆలోచించుకొండి! ఆ పైన మీయిష్టం!'

'అందుకు సిద్ధపడే గదండి మేమందులో దిగుతున్నాం!'

'సరేనండి! గాని మీరు రెండునెలల అద్దె అడ్వాన్సే ఇవ్వాలి!' సరేనని 2 నెల్ల అద్దె ఇచ్చి తాళం చెవులు తీసుకొని ఇంటికి బయలుదేరారు భద్రాచలంగారు.

♦ ♦ ♦ ♦

అతను ఇంటికి చేరేసరికి కమల వచ్చి అతనికో ఉత్తరం ఇచ్చింది. ఎల్లుండి అత్తా, బావా వాళ్లు ఇక్కడికి వస్తున్నారట నాన్నా! బావకి పరీక్ష అయిపోయేయి సెలవులని ఇక్కడికి వస్తున్నారట'

సుభద్ర, భద్రాచలం చెల్లెలు, సుధాకర్ ఆమె కొడుకు, చురుకైనవాడు. అందగాడు. ఎం. ఎస్. సి. పరీక్షయిచ్చేడు. అతనికి తన పెద్ద కూతురునిచ్చి సవంత అల్లుడిని చేసుకోవాలని భద్రాచలం ఉద్దేశం. సుభద్రా అమె భర్తా కూడా అందుకు అంగీకారంగానే ఉన్నారు. సుధాకర్ కి కూడా కమలంటే ప్రాణం. సెలవులిచ్చేసరికి మేనమామగారింటికి ప్రయాణమవుతూ ఉంటాడు.

వాళ్ళు వస్తున్నారని విని చాలా సంతోషించేరాయన,

మర్నాడు భద్రాచలంగారు సామానులన్ని లారీలలో చేరవేసి కొత్త ఇంటికి మారిపోయేరు.

ఇల్లు చాలా బావుంది, చుట్టూ పెద్దతోట, ముందరికి కాంపౌండు మధ్యన ఇల్లు, ఇంటిముందర పెద్ద సావిడి, దానికి వెనక పెద్దతోట తోటను ఆనుకొని అటు రెండు ఇటు రెండు గదులు తరువాత వంటిల్లు, బాతురూము ఆ తరువాత మళ్ళా సావిడి, మేడమీద రెండుగదులున్నాయి. మేదమీదకి వెళ్ళడానికి మెట్లు తోటలోనే ఉన్నాయి.

కొత్త ఇల్లుచూచి చాలా ఉత్సాహపడ్డారు పిల్లలూ, పెద్దలు, 'ఇలాంటి ఇంట్లో దయ్యాలున్నాయన్న వదంతి ఎలా ఏర్పడిందని!' ఆశ్చర్యం పడ్డారు కూడా.

లోపల కమల, విమల, పార్వతమ్మ సామానులు సర్దడంలో మునిగి ఉన్నారు. పిల్లలు తోటలో చేరారు. భద్రాచలంగారు సావిడిలో కూర్చుని పేపరు చూసుకుంటున్నారు.

ఇంతలో ఒక 50 ఏళ్ళ ఆడమనిషి గేట్లోంచి లోనిక్కి ప్రవేశించింది. 'ఈమె ఎవరా!' అని భద్రాచలంగారు ఆలోచించేంతలో అమె అతనితో, 'నాపేరు వెంకటలక్ష్మండి! నేను మీ ఇంటికి కొంచెం దూరంలో అకనపడే ఇంట్లో వుంటున్నాను! నాకు ఎవరూ లేరు. అందరింట్లో వంటదార్లు చేసుకొని ఆ వచ్చేడబ్బుతో రోజులు గడుపుతున్నాను.

'మీ కేమైనా వంటమనిషి అవసరమేమో అని వచ్చాను.'

అదివిని భద్రాచలంగారు ఆలోచనలో పడ్డారు. ఇంకో రెండు రోజుల్లో చెల్లెలు కొడుకువస్తారు. పార్వతికి వంటో అంతగా బావుండడం లేదు. వీరందరికి వంట చెయ్యాలంటే కష్టం. అది కాకుండా యిది దయ్యాలకొంప అంటున్నారు. వంటమనిషిని పెట్టుకుంటే ఒకరికి ఒకరు మనుషుల సందడి ఎక్కువై అంత భయముండదు. ఆ ఆలోచనతో అతను లోపలికి వెళ్లి భార్యతో సంప్రదించారు. మొదట ఒప్పుకోకపోయినా ఆవిడ కూడా ఒప్పుకుంది.

అతను బయటికివచ్చి, 'సరేనండి, మీరు యిహాశే పనిలో చేరండి మీ కెలాగా ఎవరూ లేరంటున్నారు మా యింట్లోనేపడుకోండి మా కుసాయంగా ఉంటారు!'

'అలాగే నాయనా' యికవాడే ఉంటాను! నాకుమాత్రం యింట్లో ఎవరున్నారు? యింటికి తాళం వేసుకొని వస్తాను!'

మరికొంచెం సేపటిలో వెంకటలక్ష్మమ్మ యింటికి తాళం వేసుకొని వీరింటికొచ్చి పనిచేయడం మొదలుపెట్టింది.

వెంకాయమ్మ చాలా సాత్వికురాలు, తనమాటలతో ఆప్యాయతతో రెండుగంటలలోనే అందరి అభిమానం చూరగొంది.

♦ ♦ ♦ ♦

పగలంతా సందడిగా గడచిపోయింది. చీకటిపడింది. ఏడుగంటలమేసరికి అందరూ ఇంటికి చేరుకున్నారు. లైట్లన్నీ వెలిగించేరు—గాని ఈ ఇల్లు ఊరుకోస నుండడం వల్ల నిర్జనంగా చాలా నిశ్శబ్దంగా ఉంది.

ఆ సమయంలోనే అందరికి ఆది దయ్యాలకొంపని జ్ఞాపకంవచ్చి గుండెలు గుబ గుబ లాడసాగేయి.

చుట్టూ ఉన్న తోట చీకట్లో గుబురుగా దయ్యంలా ఉంది.

'అన్నయ్యా! ఈ ఇంటిలో దయ్యాలున్నాయంటావా?' ప్రశ్నించింది కమల.

'ఊరుకోవే ఎవరేనానవ్వుతారు ఈకాలంలో దెయ్యాలేంటి? మనసులో అభావం పెట్టుకుంటే భయమేస్తుంది. ఊరుకో!'

ఎంత ఊరుకోమన్నా పిల్లలందరికీ భయంగానే ఉంది.

తనగదిలోకి వెళ్ళిన కమల కిటికి తలుపులుతీసి బయయటకు చూచింది సరిగా అదే సమయానికి ఒక నీడ తోటలో కదిలింది. ముందర బయపడ్డా తరువాత తమ ఇంట్లో వారెవరైనా అయుంటారేమోనని లోపలికి వెళ్ళి అందరూ ఇంట్లో ఉండడం చూచి ఆశ్చర్యపోయింది.

'అన్నయ్యా! నాగది కిటికీ తలుపుతీసి చూచేసరికి తోటలో ఏదో నీడ కదిలింది. నాకు భయమేస్తున్నది బాబు!'

'చా ఊరుకోవే చెల్లీ, నువ్వు అదేభావంతో ఉన్నావు కాబట్టి అలా అన్పించి ఉంటుంది.యింకా తమ్ముళ్లు వాళ్ళు, నింటె జడుసుకుంటారు ఊరుకో!'

గుప్ చుప్ గా నోరుమూసుకుంది కమల.

అందరి భోజనాలు అయిపోయేయి.యింట్లో అందరూ ఒకేచోట పడుకుందామనుకున్నారు. రామం 'నాకేం భయంలేదని మేడమీద గదిలో వెళ్ళి పడుకుంటాను!' అన్నాడు.

'అన్నయ్యకి లేని భయం నాకు ఉండేంటి? నేనూ మేడమీద నాగది లోపడుకుంటాను' అని కమల కూడా మేడమీద గదిలో పడుకుంది.

భద్రాచలంగారు, పార్వతమ్మగారు అతనితల్లి మిగతా పిల్లలందరూ హాలులో పడుకున్నారు.

వెంకటలక్ష్మమ్మగారు వంటింటి సావిడిలో పడుకున్నారు.

♦ ♦ ♦ ♦

రాత్రి 12 గంటలయింది. అంతవరకూ దయ్యాల గురించి ఆలోచిస్తూ నిద్రపోని కమలకి నిద్రపట్టింది. ఇంతలో దడాలు దడాలు మని కిటికీ తలుపులు కొట్టుకున్నాయి. ఆ శబ్దానికి ఉలికి పడిలేచిన కమల గాలికి కిటికీతలుపులు కొట్టుకున్నాయేమో నని చూచింది. బయటెక్కడా గాలిలేదు. దానితో అమెకు భయంతో చెమటలు కారసాగేయి. అన్నయ్యని పిలుద్దామా అనుకొన్న కమల మరోసారి తలుపులు ఎవరో తోసినట్టు మూసి వేయబడడంతో నోటింట మాటరాక మంచంమీద అలాగే కూర్చుండి పోయింది.

రామం మంచి నిద్రలో ఉన్నాడు. తలుపులు ఎవరో కొట్టున్నారు.

'ఇంత రాత్రప్పుడు ఎవరు తలుపులు తడ్తారు? కమల పాపం భయపడి తలుపులు తడ్తున్నాదేమో? పిచ్చిపిల్ల దానికి చాలా భయం ఏదోవంతానికి మీదకొచ్చి పడుకుంది గాని,' ఆ ఆలోచన రాగానే మంచంమీంచి లేచాడు రామం. ఇంతలో మళ్ళా శబ్దమయింది.

'వస్తున్నా చెల్లి ఉండు,' అంటు తలుపులు తీసిన రామం తెల్లబోయేడు అక్కడ ఎవరూ లేరు. వరండామీద కూడా ఎవరూలేరు చెల్లెల గద్దివైపు చూచేడు ఆ తలుపులు వేసేఉన్నాయి. అయినా ఎందకైనా మంచిదని తలుపులు తట్టాడు రామం.

పాపం భయంతో గడ్డకట్టుకు పోయిన కమల భయంతో మరింత గజగజావణక సాగింది.

'యింతలో, చెల్లీ! తలుపుతియ్యి!'అన్న రామం గొంతు వినగానే ప్రాణాలు లేచివచ్చి తలుపుతీసింది.

'నువ్వా, అన్నయ్యా? చాలా భయపడ్డాను!'

'అదిసరేగాని చెల్లీ నువ్వుగానివచ్చి నాగది తలుపులు తట్టావా?'

'నేనా? భయంతో చస్తుంటే! అనుద్దామన్నా నోటి మాటరాక!'

'ఏం? ఏమయింది, చెల్లీ? నాకు గబుక్కుమని పెద్ద చప్పుడవగానే తెలివి వచ్చింది. గాలికి తలుపులు కొట్టుకుంటున్నాయేమో అంటే గాలిలేదు ఇంతలో ఎవరో మూసినట్టే ఆ రెండు కిటికీ తలుపులు మూసుకున్నాయి. నిన్ను పిలుద్దామన్నా నోట్లోంచి మాటరాలేదు!'

'యింతకీ నువ్వు నేను పిలుస్తానన్నానని ఎలా అనుకున్నావు?'

తనకి జరిగిన అనుభవం చెప్పేడు రామం.

'యిది దయ్యాలకొంపనే, అన్నయ్యా! నాకు చాలా భయమేస్తుంది. కిందికి పోదాం పద!'

'చాల్లే, దెయ్యం ఏంటి? గాలికి అలా చప్పుళ్ళు అయుంటాయి!' మనస్సులో భయమేస్తున్న చెల్లెలికి ధైర్యం చెప్పి తనగదిలోకి వచ్చి పడుకోన్నాడు.

కమల రామం గదిలో పడుకుంది. మరే విశేషం లేకుండా తెల్లవారింది,

♦ ♦ ♦ ♦

మర్నాడు తమ అనుభవాలను తలితండ్రులకు చెప్పేరు రామం, కమల.

'ఏమీ లేదర్రా! మీరు అనుమానంతో పడుకున్నారు కాబట్టి అలా భ్రమపడి ఉంటారు' తేల్చేసారు భద్రాచలంగారు.

'అమ్మా! నేను ఇక్కడ నాచీర ఎండవేసుకున్నాను. నువ్వుగానీ తీసేవా?' ప్రశ్నించింది కమల.

'లేదమ్మా నేను తీయలేదు చెల్లిని అడుగు తీసిందేమో!'

ఎవరూ తీయలేదని చెప్పేరు.

ఎవరూ తీయకపోతే ఆరవేసిన చీర ఏమయింది? మాయమయి పోయిందా? ఎంత వెతికినా కన్పించక ఎవరైనా దొంగ ఎత్తుకు పోయారేమోనని ఊరుకున్నారు.

కాని మర్నాడు కూడా కొన్ని జాకెట్లు, బనీనులు ఎండవేసినవి కన్పించలేదు. ఎవరూ బయటనుంచి రావడానికి లేదు, ఇంట్లో వాళ్లు ఎందుకు దాచేస్తారు? ఇది దయ్యాలకొంపనేమో నని అనుమానం వచ్చింది. అందరికినీ అయినా చూద్దా ఏం జరుగుతుందో, మరో ఇల్లు దొరికే వరకు ఇక్కడ ఉండకలపిందే, అని దేముడిమీద భారం వేసి ఉండిపోయారు.

రాత్రయింది 'ఇవాళ ఎక్కడ పడుకుంటావే చెల్లి!' కమలను ప్రశ్నించాడు రామం.

'నేను మేడమీదపడుకోను, బాబు! ఇక్కడే పడుకుంటాను! నాకు భయం, ఇంతకీ నువ్వెక్కడ పడుకుంటావు? ఇక్కడే పడుకో నువొక్కడివిమీద వద్దు!'

'అదే నేనూ అనుకుంటున్నాను. నేనూ కిందేపడుకుంటాను.' అన్నాడు రామం.

అందరూ హాల్లో నే పడుకున్నారు.

'టప్' మని బుజ్జికి ఏదో తగలడంతో గభీలున లేచారు భద్రాచలంగారు. తండ్రిని చూసేసరికి అదో రాయి, రాయిని ఎవరు విసిరి ఉంటారు?'

ఆలోచిస్తూ ఉండగానే దబదబ మంటు మరికొన్ని రాళ్లు అందరి దగ్గరా పడ్డాయి. ఆ శబ్దంతో అందరూ మేలుకున్నారు.

అందరిగుండెలు గబగబ కొట్టుకున్నాయి. కాళ్లూ చేతులు ఆడడం మానివేసాయి.

'ఏమండీ ఇది నిజంగా దెయ్యాలకొంపే నండీ లేకపోతే ఇంక కొత్త ఇంటిమీది రాళ్ళు పడుతున్నాయేంటి? ఎక్కడనుంచి పడుతున్నాయంటారు? మీరు రేపేదైనా ఇల్లు చూడండి చిన్నదైనా సరే మారిపోదాం.'

సరేలే! చూద్దాం, ఇప్పుడీ గండం గడవనీ,' మరి కంటిమీద కునుకు లేకుండా జాగరంచేస్తూ కూర్చున్నారందరూ.

♦ ♦ ♦ ♦

మర్నాడు-

'పార్వతీ! నేను మీ వదినని, మా అల్లుడిని తీసుకు వస్తాను రైలు వచ్చేటయిమయింది. మనం కొత్త ఇంటికి మారేం అని వాళ్ళకి తెలియదు కూడా!'

'సరే! వెళ్ళిరండి నేను వెంకటలక్ష్మిని పంటప్రయత్నం చేయమని చెప్తాను.'

ఇంకో గంటలో సుభద్రమ్మగారు, సుధాకర్ తో భద్రాచలంగారు బండీ దిగారు.

అత్తను సుధాకర్ ను చూడగానే పిల్లలందరూ 'కమలక్కోయ్! సుధాకర్ బావొచ్చాడోయ్! సుధాకర్ బావ!' అని గోలపెట్టడం మొదలు పెట్టేరు.

ఆ సందడి విని బయటకువచ్చిన కమల ఎదురుగా సుధాకర్ తననే పరీక్షగా చూస్తూండటం చూచి సిగ్గుతో లోపలికి పరిగెట్టింది.

(తరువాయి 67వ పేజీలో)

(62వ పేజీ తరువాయి)

'అత్తా! మాకేం తెచ్చావ్?'

'ఇస్తానుగాని, అన్నయ్యా! ఇల్లు చాలా బాగుంది. సుమీ! ఎంత అద్దె? చిన్న బంగళాలా ఉంది!'

'రాత్రవనీ అత్తయ్యా! బంగళా మజా తెలుస్తుంది. మేం రేపో మాపో ఇల్లుమారి పోతున్నాం' పిల్లలు అందుకున్నారు.

'ఏం? రాత్రి ఏమవుతుంది భావా? నువ్వు సమంగా చెప్పు!' రామంని ప్రశ్నించాడు సుధాకర్.

రామం కూచ తప్పకుండా జరిగిన సంగతులన్నీ వివరించేడు.

'ఛ. ఛ! నాన్సెన్స్ దెయ్యాలేంటి? ఇందులో ఏదో కిటుకుంది. నేను కనుక్కుంటాను ఉండండి' ప్రతిజ్ఞ చేసాడు సుధాకర్.

'సరే లెండి! రైలు దిగారో లేదో ఆ బోగట్టా లెందుకు స్నానం చేసి బోజనాలకి లేవండి.' అన్న పార్వతమ్మ మందలింపుతో అందరూ అక్కడనించి లేచారు.

భోజనాలు అవీ అయి స్థిమితంగా కూర్చున్న తరువాత!

'నిజంగా నిన్న నువ్వు అంత భయపడ్డావా? కమలా!' ఆప్యాయంగా ప్రశ్నించాడు కమలని సుధాకర్' అయినా చదువుకుంటున్న దానివి నీకు దెయ్యాల భయమేమిటి?'

'లేదు, బావా! నువ్వు అలా అనకు, అది నిజంగా దెయ్యాలపనే! లేకపోతే గాలిలేకుండా తలుపులు ఎవరో తీసినట్టు మూసుకు పోవడమేమిటి? పోని నాకేదో భ్రమ అంటే అన్నయ్యకి జరిగిన అనుభవం, కిందపడ్డ రాళ్ళు యివన్నీ చూస్తుంటే ఇది దెయ్యాలపనే అనిపించడం లేదూ!'

'లేదు కమలా! దయ్యాలున్నాయంటే నేను నమ్మను. ఆమె దయ్యాలే నేను చూస్తాను. ఎలాగైనా ఈ దెయ్యాలపని పడ్తాను.'

'అమ్మ బావో! నువ్వు దెయ్యాల ఊసుపెట్టకు నాకు భయం, మెల్లిగా ఈ రెండురోజులు జాగ్రత్తగా గడిపిస్తే నాన్నగారు ఇంకో ఇల్లు చూస్తున్నారు వెలిపోవచ్చు!'

'ఛా అంత భయం దేనికి? కమలా? నాకేం జరగదులే చూస్తూ ఉండు ఆ దెయ్యాని తెచ్చి నీ ముందు పెడ్తాను,' నవ్వుతూ అన్నాడు సుధాకర్.

యింక భావతో చెప్పి లాభంలేదని, పడుకో బావా రాత్రంతా ప్రయాణం, తరువాత దెయ్యాల సంగతి ఆలోచిద్దువు గాని,' అని అక్కడినుంచి లేచింది కమల.

సాయంత్రం పిల్లలందరూ, కమలా, విమల, రామం సుదాకర్ అందరూ తోటలో తిరగడానికి బయలు దేరేరు. పిల్లలు తోటలో ఆడుకోటం మొదలు పెట్టేరు. కొంచెం చీకటి పడుతుండగా 'కమల, మీరు కూడ పదండి, లేదా ఇంట్లోకి వెళ్ళి పొండి మేమలా తోట కొసవి తిరిగివస్తాం!' అని చెప్పి సుధాకర్ రామంతో బయలుదేరేడు.


మా ఖాతాదారులకు-శ్రేయోభిలాషులకు

దీపావళి అభినందనలు!!!

దీపావళి పండుగకు

# ప్రభాత్ బనియన్లు

కొని ధరించి ఆనందించండి.



తయారించువారు

**PRABHAT HOSIERY**

3/27. Kangeyam Road : : TIRUPUR-4.

ప్రతీ చెట్టునీ పుట్టనీ పరిశీలనా దృష్టితో చూస్తు తోటకొసవరకు వెళ్ళి ఇంటికి బయలు దేరేరు సుధాకర్ రామం.

హాస్య పరాచికాలతో భోజనాలు ముగిసేయి. అందరూ ఎంత ఉత్సాహంగా ఉన్నా దయ్యాల భయం అందరిని పీడిస్తున్నాది. మనస్సులో ఎవరికే అపాయం వాటిల్లుతుందో అని అందరూ గడగడలాడుతూనే ఉన్నారు.

సుధాకర్ మేడమీద గదిలో పడుకుంటానన్నాడు కమలా, తల్లీ మిగతా అందరూ ఎంత ప్రతిమాలినా వినక మేడమీదికి వెళ్ళిపోయేడు.

అక్కడ ఉన్న రెండు గదులను, వరండాను చుట్టుపట్ల ప్రదేశాలను జాగ్రత్తగా పరిశీలించి తనగదిలోకి వెళ్ళిపడుకున్నాడు సుధాకర్.

రాత్రి జరుగుతున్నది. చుట్టూకటిక చీకటి, అమావాశ్యరాత్రి, తోటలో గుడ్లగూబలు అరుస్తున్నాయి. ఇంట్లో అంతా నిశ్శబ్దంగా ఉంది. యింతలో దభేలామని పెద్దవస్తువు అందరిమద్యా పడింది.

దానితో అందరూ లేచి భయంతో కేకలు వేయడం మొదలుపెట్టేరు. 'ధన్ మని కిందపడ్డ శబ్దానికి కిందనుంచి లీలగా విన్పిస్తున్న కేకలకి ఉలిక్కిపడి లేచిన సుధాకర్ 'కింద' యింతలో ఏదో తెల్లటి ఆకారం అతనిని రాసుకుంటూ దూసుకుపోయింది,

అది ఏదో తెలుసుకుందామని కళ్లు నులుపుకొని చూసిన సుధాకర్ కి ఏ ఆకారం కన్పించలేదు.

చుట్టూ ఒకసారి చూచి కిందకి దిగివచ్చాడు.

కిందికి వచ్చేసరికి అందరూ భయంతో కేకలు వేస్తున్నారు. అంతా చీకటిగా ఉంది లైటులేదు. వేస్తే ఎవరిని దెయ్యం ఏంచేస్తుందో అన్న భయంతో 'స్విచ్, దగ్గరకు ఎవరూ వెళ్ళలేదు. కిందకు దగిన సుధాకర్ లైటు స్విచ్ఛి వేసేడు.

అంత చీకటిని మటుమాయం చేస్తు ఎలక్ట్రిక్ లైటు ప్రకాశవంతంగా వెలిగింది ఆ వెలుగులో కనబడిన దృశ్యాన్ని చూసి అందరూ ఆశ్చర్య పోయేరు.

ఒక నల్లటిపెట్టె అందరి మద్యా పడుంది!!!

ఎవరికి ఆ పెట్టెదగ్గిరకి వెళ్లడానికి కూడా ధైర్యం చాలడం లేదు. ఎక్కడి వాళ్ళక్కడే ఆ పెట్టెను చూస్తూ కూర్చుండి పోయారు. అదెక్కడి నుంచి పడుందో ఎవరికి అంతు చిక్కడం లేదు.

సుధాకర్ ధైర్యంగా పెట్టెదగ్గరికి వెళ్లి మూత తెరిచాడు.

అందులో కనబడిన వస్తువును చూచి మొదట ఆశ్చర్యపోయాడు తరువాత బిగ్గరగా నవ్వుతూ, కమలా! దెయ్యానికి నీమీద చాలా జాలి! నీ పోయిన చీరని మళ్ళా జాగ్రత్తగా ఈ పెట్టెలోపెట్టి పంపింది!' అని పెట్టెలోంచి చీరను బయటకు తీసాడు.

''ఆ' అన్నారు అందరూ ఒక్కసారి!!!

'ఇది నిజంగా దుయ్యాలకొంపే!' అందరూ నిర్ణయించారు.

తరువాత మరి ఎవరికి నిద్రపట్టలేదు.

తెల్లవారింది.

కానీ ఎవరికి బయటికి వెళ్లడానికి కూడా ధైర్యం చాలడంలేదు. ఎక్కడనుంచి దయ్యం వచ్చి మీదపడుతుందని భయపడసాగేరు.

సుధాకర్ యింటియొక్క ప్రతీభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించసాగాడు. తరువాత మెల్లిగా వెంకటలక్ష్మమ్మ దగ్గరికి వెళ్లి వెంకమ్మగారూ! నిజంగా ఈ యింట్లో దయ్యాలున్నాయంటారా? ముందర ఈ యింట్లో ఉన్నవారికి అవి కనిపించేయా''

'అవును, నాయనా! ఇది దయ్యాలకొంపే'

మీరు గనుక ధైర్యంచేసి ఇన్నిరోజులున్నారు గాని ఈ యింట్లో దిగిన వారందరూ వచ్చిన మర్నాడే ప్రయాణం కట్టేవారు.

'వెంకాయమ్మగారు మీకు దెయ్యాల భయంలేదా!'

'నాకు భయమేమిటి, నాయనా? నాకు దెయ్యాలేమిటి చేస్తాయి?'

'ఆహా' సరే! అక్కడనుంచి నిష్క్రమించాడు సుధాకర్.

♦ ♦ ♦ ♦

అప్పుడే విమల జడవేసుకుని తన గదినుంచి బయటకు వచ్చింది. ఎవరో జడపట్టుకొని గుంజారు. 'చాలురా! వెదవ అల్లరీ నీవునూ' అని వెనక్కి తిరిగింది విమల తమ్ముడే జడ లాగేడనుకుని. అక్కడ కమ్ముడులేదు. ఎవరూ లేరు. తనభ్రమకు తనే నవ్వుకునిది. మరో రెండడుగులు వేశింది. యింతలో మళ్ళా ఎవరో జడపట్టుకొని గుంచినట్టయింది. భీతరపోయిన విమల తిరిగి చూచింది ఎవరూ కనిపించలేదు 'అమ్మబాబాయ్!' గావుకేకపెట్టింది విమల కాళ్ళూ, చేతులు నిలవకుండా వణకడం మొదలు పెట్టేయి.

'ఏమయిందమ్మాయి?' ప్రశ్నించింది వెంకాయమ్మ.

'ఏమయిందంటా రేమిటండీ? దెయ్యం నా జడ పట్టి గుంజింది.

యింతలో ఆ కేకలకి అందరూ అక్కడికి చేరుకుని జరిగిన సంగతంతా విన్నారు.

'అయ్యో! పళ్ళలాంటి నాపిల్లలిని దెయ్యాలు పట్టుకు పీడిస్తున్నాయండీ 'ఈ యిల్లు వేగరం మార్చండి బాబూ అంటే మీరు వినరు. యిప్పుడే వెళ్ళి యింక యిల్లు చూడండి. సాయంత్రసరికి మారిపోదాం!' భయంతో గడ్డ కట్టుకుపోతూ భద్రాచలం గారిని బ్రతిమాలింది పార్వతమ్మ !

'ఉండు అత్తయ్యా! అంత భయమేమిటి? ఉన్న పళం గామనకి యిల్లెక్కడ దొరుకుతాయి? ధైర్యంగా ఉంటే ఏదెయ్యాలు మనకేమి చెయ్యలేవు' ధైర్యం చెప్పేడు సుధాకర్.

అందరూ ఆ విషయమే చెప్పుకుంటూ భోజనాలు ముగించేరు. క్రమంగా రోజంతా నడిచి సాయంత్రమయింది. సుధాకర్ యింటినుంచి బయటకువచ్చి బయట ప్రదేశమంతటిని పరిశీలించ సాగేడు.

దూరంగా ఉన్న ఒక చిన్న ఇల్లు తప్ప ఆ చుట్టుపట్ల మరేమి యిల్లులేవు అదేవంట లక్క వెంకటలక్ష్మి యిల్లు కాబోలునని ఆ యింటివరకు వెళ్ళి ఆ ప్రదేశాన్నంతటినీ పరిశీలించి తిరిగి యింటికివచ్చాడు.

అతను వచ్చేసరికి అందరూ హాలులోనే కూర్చున్నారు.

భావా! 'ఈరాత్రి ఎలాగడుస్తుందో నాకు భయంగా ఉంది. మెల్లిగా ఈ యింటినుంచి ప్రాణంతో బయట పడితే చాలు ఈ రాత్రి పడుకునే టప్పుడు దీపాలు వెలిగించుకుని అందరం యిక్కడే పడుకుందాం' అంది కమల.

'అది కాదు కమలా దీపాలు ఉంటేమటుకు వచ్చే దయ్యం రావడం మానేస్తుందంటావా? అయినా దీపాలు ఆర్పేసే ఉంచుదాం' అయితే ఆ దెయ్యం ఎలాంటిదో పసికట్టటానికి వీలుంటుంది.

త్వరత్వరగా అందరూ భోజనాలు ముగించి హాలులోకి చేరేరు. కబుర్లాడుతు 11, 12 గం॥ల వరకు గడిపేరు కాని తరువాత నిద్రదేవత ఒడిలో చేరిపోయేరు.

మెల్లిగా చిన్నముల్లు ఒంటిగంట దగ్గరకు చేరింది.

'దభేలు'మని శబ్దంచేస్తూ ఏదో అందరిమధ్యా పడింది, గుండె లదిరించే శబ్దం అందరూ పెద్ద పెట్టున కేకలు వేస్తూ లేచిపోయేరు.

ఆ శబ్దానికి ఉలిక్కిపడి లేచిన సుధాకర్ తన నిద్రకు తనే తిట్టుకుంటూ చుట్టూ పరిశీలించాడు. ఏవో తెల్లటి ఆకారం కనిపించినట్టయి మాయమయింది.

గబుక్కున లైటు వెలిగించేడు. లైటువెలుగులో అందరూ మరి ఒకసారి ఆశ్చర్యపోయేరు.

ఎదురుగుండా ఒక పెద్ద నల్లనిపెట్టె అందరిమధ్యా పడుంది.

ఈమారు కూడా సుధాకరే పెట్టె తెరిచాడు.

దాని నిండా చిన్నపోయిన జాకట్లను బనీనులను పరికిణీలను తీసి కుప్పవేసేడు. చటుక్కున ఏదో తోచి ఒక్కొక్కబట్టను వాసన చూడసాగేడు.

అంత భయంలోనూ సుధాకర్ వింత ప్రవర్తనకు విస్తుపోయారు అందరూ.

'ఏమిటి అలా వాసన చూస్తున్నావు?' ప్రశ్నించాడు రామం.

'లేదు భావా! దెయ్యం గురించి యిప్పుడే మెల్లి మెల్లినా తెలుస్తున్నది. రేపు సాయంత్రానికి మీ అందరికీ దెయ్యంగురించి వివరిస్తాను. మీ ఎవరికీ భయంలేదు అందరూ నిశ్చింతగా పడుకోండి'

అందరూ పడుకున్నారు. సుధాకర్ మటుకు తీవ్రంగా ఆలోచిస్తూ చాలాసేపటిదాకా మేల్కొని ఉండి పోయాడు.

మర్నాడు తెల్లవారింది. గాఫీ, టిఫిన్లు ముగిసేయి.

సుధాకర్ యింటనుంచి బయలుదేరాడు. యింతలో రామం, భావా! నేనుకూడా వస్తున్నా ఉండు. ఎక్కడికి వెళ్తున్నావు? అన్నాడు.

'ఏదో ఉత్తినే ఆలా బయలుదేరెను పద'

ఇద్దరూ ఊర్లో ప్రవేశించి బజారు చేరుకున్నారు. సుదాకర్ తిన్నగా వెళ్ళి ఒకతాళం కొట్టుచేరేడు. ఒక తాళం చెవి బేరం ఆడి తీసుకున్నాడు.

'యిదెందుకు భావా?' 'పనుందిలే'

తిరిగి యింటికి చేరుకున్నారు. అందరూ భోజనాలకు కూర్చున్నారు.

'భావా! దెయ్యాన్ని తెలుసుకుంటానని చీరలు వులికేవు, తెలిసిందా?' వేళాకోళమాడింది విమల.

'ఉండు మరదలా! అంత తొందరయితే ఎలాగ సాయంత్ర అంద ఇంట్లోనే ఉండండి చెప్తాను.

భోజనాలయాక అందరూ నిద్ర కుపక్రమించారు. సుధాకర్ ఎక్కడికో ప్రయాణమయ్యాడు. అందరూ నిద్రలేచి కాఫీటిఫెన్లు ముగించారు. ఇంకా సుధాకర్ ఇల్లు చేరలేదు. మెల్లగా సాయంత్రం అయిదుగంట లయింది.

సుధాకర్ ఇల్లు చేరుకున్నాడు, స్నానంచేసి కాఫీ

టిన్‌లు ముగించాడు. అందరూ కుతూహలంతో 'సుధా కర్ ఏమిటి చెప్తాడో?'నని ఎదురు చూస్తున్నారు.

సుధాకర్ వంటలక్కతో సహా అందరిని హాలులో చేరుకోమన్నాడు అందరూ ఒక్కొక్కరుగా హాలులో చేరేరు. వంట లక్క కూడా వచ్చి కూర్చుంది.

సుధాకర్ గొంతు సవరించుకొని చెప్పడం మొదలు పెట్టేడు.

'ఇది దెయ్యాల పనికాదని నాకు మొదటే అనుమానం తట్టింది. అందుకే పరిశీలించడానికి పూనుకున్నాను. ఇది మనుషులు చేసేపనే! ఎవరు ఈపనిని ప్రత్యేకంగా చేస్తారు? మనకెవరికి ఆ అవసరంలేదు.'

'ఎవరైంది అవసరం? ఎవరా దెయ్యం?'

'ఎవరు దెయ్యం?' అందరూ ఆత్రుతతో ప్రశ్నించారు.

'వంటలక్క వెంకటలక్ష్మమ్మ' తాపీగా సమాధాన మిచ్చాడు సుధాకర్.

'ఆ' నిర్ఘాంత పోయారు అందరూ, వంటలక్క వెంటనే లేచి 'ఏదో కొడుకులేదని నామీద అభాండాలు వేస్తారా? ఇదేమైనా బావుందా? ఇపుడే నేను వెళిపో తున్నాను'

సుధాకర్ ఆవిడని ఆపి 'ఇదిగో వెంకట లక్ష్మమ్మ గారూ ఈ ఉత్తరం చూడండి ఇది మీదేనా? దీనివల్లనే తెలుస్తున్నది మీరే దెయ్యమని చేసేదిలేక కింద కూల బడింది వెంకటమ్మ.

'బాబూ! నీకెలా తెలిసింది వెంకాయమ్మే ఈ పనులు చేస్తున్నాదని?'

ముందురోజు మీ అనుభవాలను విన్నాను. ఆవేమిటో దెయ్యం పనులలాగ తోచలేదు. అయినా ఏమో చూద్దాం అనుకున్నాను. మీ అందరిమధ్య రాళ్లు పడ్డాయిగాని వంటలక్క దగ్గరపడలేదు. అది నాలోకొంచం అను మానంలేపింది

'రెండోరోజు పెట్టెపడ్డప్పుడు, నేను కిందికివస్తుంటే ఏదో ఆకారం నన్ను రాసుకుంటూ వెళ్ళింది, అది స్త్రీ ఆకారం లాగే ఉంది. కింద పెట్టెలో చీర చూసేకా నేను కూడా దెయ్యాలున్నాయా?' అని భయపడ్డాను.

'నిన్న పెట్టె పడ్డప్పుడు అందులో బట్టలను వాసన చూసేను. వాటిలో కొన్ని సాంబారు వాసన కొన్ని కూరవాసన వేయడం మొదలు పెట్టేయి. దానితో నా అనుమానం వెంకాయమ్మమీద ప్రసరించి దృఢపడింది.

'అయినా తొందరపడక ఆమె ఇంటి తాళం చెవి లాటిదే ఒకటి కొని, ఆమె మన యింట్లో ఉన్నప్పుడు ఆ యింట్లో ప్రవేశించేను. మన యింట్లో పడ్డలాటి నల్ల పెట్టెలు ఒకటిరెండు జాకెట్లు, బనీనులు ఆ యింట్లో కనపించేయి.

అన్నీ వెతకగా ఈ ఉత్తరం లభ్యమయింది అందులో యింటిని స్వాధీనం చేసుకోడానికి ఆవిడ దెయ్యంలా నటి స్తున్నట్టు మద్రాసులో ఉన్న తనకొడుకుకి ఉత్తరం రాసింది! అది ఆవిడపోస్టు చేయటం మరిచిపోవడంవల్ల నాకు లభ్యమయింది.

'అయితే ఆవిడ ఈ యింటిని ఎందుకు స్వాధీనం చేసు కోడానికి ప్రయత్నించింది' ప్రశ్నించారు భద్రాచలం గారు.

'అది మనం ఆవిడ ద్వారానే వినాలి!' అన్నాడు సుధాకర్.

వెంకాయమ్మగారు! చెప్పండి! ఎందుకు మీరీ ప్రయ త్నాలుచేసి ఎవరూ యింటిలో ఉండకుండా చేస్తున్నారు.

'నాయనా! ఈ యిల్లు మాపూర్వీకులది. న్యాయంగా మాకు రావలసింది. కాని ఈ యింటాయన తాత అన్యా యంగా తన స్వాధీనం చేసుకున్నాడు. అతని కాలంలో నేను చిన్నపిల్లని, మావాళ్ళేమి ప్రయత్నాలు చేయలేక పోయేరు. నాది చాలా ఉద్రిక్త స్వభావం, మాకు న్యాయంగా రావలసిన యిల్లు అన్యాయంగా వాళ్ళు అను భవించడం చూడలేక పోయేను.

'అందుకనే ఆ చిన్న యింట్లో ఉంటూ ఈ యింట్లో చేరిన వారందరిదగ్గర చనువు సంపాయించుకుని రాత్రి పూట వీలయితే, పగటిపూట దెయ్యం చేష్టలు చేస్తూండే దానిని. అందరూ భయంతో పారిపోయేరుగాని వివే కంలో ఆలోచింపలేక పోయేరు. నీ కుశాగ్రబుద్ధి వలన నేను పట్టుబడ్డాను!'

'అన్నీ బాగానే ఉన్నాయిగాని, వెంకాయమ్మగారు! మీరు దెయ్యంలా అందరిని జడిపించి యిల్లును వశం చేసు కోవాలనుకోడం చాలా అన్యాయంగా ఉంది. [illegible]న ఆధా రాలు చూపెట్టి కోర్టులో గెలుసుకుంటే ఎంతో బాగుం డేది' అన్నాడు సుధాకర్.

విచారంతో తలవంచుకుంది వెంకటలక్ష్మమ్మ.